॥ ధర్మో రక్షతి రక్షితః ॥

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజిక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

సత్యం
సేవ
సంస్కృతం
సమాజ శ్రేయస్సే
మా ధ్యేయం

మంగళవారం 15 సెప్టెంబర్ 2026 | www.tmedia.net.in | /TmediaNetIn | info@tmedia.net.in | సంవత్సరం : 13 | సంచిక : 324 | పేజీలు : 4 · ధర : ₹5


## భక్తిశ్రద్ధలతో ఊరూరా గణేష్ ఉత్సవాలు ప్రారంభం

**పాడ్డీ-కే గ్రామంలో ప్రత్యేక పూజలు, కనుల పండువగా ప్రతిష్ఠాపన**

**నిర్వల్, సెప్టెంబర్ 14 (లహరి):**

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నుంచి ప్రతిరోజు వివిధ ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేస్తారు.

నిర్వల్ జిల్లా కుభీర్ మండలం పాడ్డి-కే గ్రామంలోని శ్రీ దక్షిణముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో వినాయక ప్రతిష్ఠాపన కార్యక్రమం కనుల పండువగా సాగింది. వేద పండితులు సూచించిన సమయానుసారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం 1 గం. లకు భక్తి శ్రద్ధలతో గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వినాయకుని విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ హారతులు ఇచ్చి నైవేద్యాన్ని సమర్పించారు.



పాడ్డీ-కే గ్రామంలో వినాయక ప్రతిష్ఠాపన

## ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న అండాశయ క్యాన్సర్ ముప్పు..

**ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..**

- 69 శాతం మందికి అవగాహన లేదు
- ఏ వయస్సులో ఉన్నవారికి ఎక్కువగా
- పిల్లలకు పాలు ఇచ్చిన మహిళల్లో తక్కువే
- జన్యుపరంగా చరిత్ర ఉంటే ప్రమాదం ఎక్కువ



**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (లహరి):**

మహిళల్లో కనిపించే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ను కూడా అత్యంత తీవ్రమైనదిగా పరిగణిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి కేసులు, మరణాలు గణనీయంగా ఉన్నాయి. గ్లోబోకాన్ 2020 గణాంకాల ప్రకారం సుమారు 3.14 లక్షల మంది మహిళలకు అండాశయ క్యాన్సర్ నిర్ధారణ కగా, దాదాపు 2.07 లక్షల మంది ఈ వ్యాధితో మరణించారు. 2040 నాటికి అండాశయ క్యాన్సర్ కేసులు దాదాపు 40 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా. వ్యాధి నిర్ధారణ అయిన మహిళల్లో సుమారు 50 శాతం మంది దీనితో మరణించే ప్రమాదం ఉందని అంచనాలు చెబుతున్నాయి. అండాశయ క్యాన్సర్ ను తరచూ సైలింట్ కిల్లర్ గా వెల్పోంటారు. పారంభ దశలో నూరుకు దల్లో పారంభ దశలో, స్పష్టమైన లక్షణాలు కనినించకపోవడం లేదా సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయడం ప్రధాన కారణం. దాదాపు 80 శాతం మంది మహిళల్లో అండాశయ క్యాన్సర్ ముదిరిన దశలోనే గుర్తిపిస్తారు. క్యాన్సర్ దశ పెరిగే కొద్ది చికిత్స ఫలితాలు, జీవించే అవకాశాలు తగ్గుతాయి. అందుకే ప్రారంభ దశలోనే గుర్తింపడం చాలా కీలకం.

మిగతా 2లో..

## అంజనేయస్వామి భక్తికి, బలానికి, విజయానికి ప్రతీక



**హనుమంతుడి ప్రముఖ నామాలు:**

- **అంజనేయుడు** – అంజనాదేవి కుమారుడు
- **హనుమంతుడు** – ప్రసిద్ధ నామం
- **వాయుపుత్రుడు** – వాయుదేవుని అనుగ్రహం
- **మారుతి** – వాయుదేవునికి సంబంధించిన పేరు
- **కేసరినందనుడు** – కేసరి కుమారుడు
- **బజరంగబలి** – వజ్రదుమంత బలశాలి
- **రామదూతుడు** – శ్రీరాముడి దూత
- **చిరంజీవి** – యుగయుగాలూ జీవించే మహనీయుడు

**అంజనేయస్వామి సందేశం**

"శక్తి ఉన్నవాడు వినయంగా ఉండాలి.
భక్తి ఉన్నవాడు ధైర్యంగా ఉండాలి.
కర్తవ్యాన్ని నిస్వార్థంగా నిర్వర్తించాలి."

అందుకే అంజనేయస్వామిని బలం, బుద్ధి, ధైర్యం, భక్తి, విజయానికి ప్రతీకగా కోట్లాది మంది భక్తులు ఆరాధిస్తారు.

## రేపటి విశేషాలు

**జాతీయ ప్రాముఖ్యత**



ఇంజనీర్స్ డే : భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి (సెప్టెంబర్ 15, 1861). వారి జ్ఞాపకార్థ ప్రతి సంవత్సరం ఈ రోజును దేశవ్యాప్తంగా "ఇంజనీర్స్ డే"గా జరుపుకుంటారు.

**ఆధ్యాత్మిక విశేషాలు**

- **తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం** – రేపటి నుండి
- **వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు** – రెండవ రోజు ప్రత్యేక పూజలు
- **నూవాఖాయ్** – పశ్చిమ ఒడిశాలో వ్యవసాయ ఆధారిత పండుగ

**అంతర్జాతీయ ప్రాముఖ్యత**

**అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య సూత్రాలను పెంపొందించడానికి ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో ఈ రోజును జరుపుకుంటారు.

## ఈ రోజు పంచాంగం

**15, సెప్టెంబర్ 2026 (మంగళవారం)**

| | | |
|---|---|---|
| వారము | : | మంగళవారం |
| సంవత్సరం | : | పరాభవ సంతవ్వరం, దక్షిణాయనం |
| మాసం | : | అశ్వయుజ / భాద్రపద (స్థానిక ఆచారాల ప్రకారం) |
| పక్షం | : | శుక్ల పక్షం |
| విశేషం | : | ఋషి పంచమి |

**తిథి – నక్షత్రం**

| | | |
|---|---|---|
| తిథి | : | **చవితి** ఉదయం 07:44 వరకు, ఆ తర్వాత పంచమి |
| నక్షత్రము | : | **స్వాతి నక్షత్రము** మ. 03:21 వరకు, ఆ తర్వాత విశాఖ |
| యోగము | : | ఐంద్రి యోగం మ. 12:20 వరకు |
| కరణము | : | వివిర్టీ ఉ. 07:44 వరకు, తర్వాత బవ కరణ రా. 08:17 వరకు |

**శర్వం, దుర్ముహూర్తం, రాహుకాలం**

| | | |
|---|---|---|
| రాహుకాలం | : | మ. 03:21 – సా. 04:53 |
| వర్జ్యం | : | రా. 07:51 – రా. 09:33 |
| దుర్ముహూర్తం | : | ఉ. 08:29 – ఉ. 09:18 |

**శుభమస్తు – శుభదినం**